

2 లో..

ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎస్ పి,కలెక్టర్ ఆకస్మిక తనిఖీ


జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

గురువారం 14 మే 2026 పేజీలు : 14




## రైతులు అధైర్య పడవద్దు,..జిల్లా యంత్రాంగం అండగా ఉన్నది

:ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుండి వరి ధాన్యాన్ని మిల్లర్లకు చేర్చడం కోసం రవాణా వాహనాలను సమ కూర్చ డంలో భాగంగా ఈరోజు సూర్యాపేట రూరల్ పరిధి జాతీయ రహదారి 65 పై టేకుమట్ల వద్ద ట్రాన్స్పోర్ట్ శాఖ, రెవెన్యూ, సివిల్ సప్లై శాఖల అధికారుల సమన్వ యంతో లారీల యజమానులతో, డ్రైవ ర్లతో మాట్లాడి వరి ధాన్యాన్ని త్వరితగ తిన మిల్లులకు చేరవేయాలని, దీనికోసం లారీ డ్రైవర్లు యజమానులు సహకరిం చాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ కోరారు.

2

## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి

# ప్రజాప్రతినిధులు కృషి చేయాలి

### శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి

**నల్గొండ మే 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

అభివృద్ధికి పునాది విద్య అని ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలని శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన– ప్రగతి ప్రణాళికలో భాగంగా నిర్వహిస్తున్న విద్యా వారోత్సవాన్ని పురస్కరించుకొని...మిగతా 2లో





7

## స్వర్ణకారులు, అనుబంధ కార్మికుల కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్

## ప్రతి మిల్లు కనీసం 10 లారీల ధాన్యం

# దిగుమతి చేసుకోవాలి

**ప్రతి మిల్లు కనీసం 10 లారీల ధాన్యం దిగుమతి చేసుకోవాలి**

**ట్రక్ సీట్ల టాబ్ ఎంట్రీ నూరు శాతం పూర్తి చేయాలి**

**– కలెక్టర్ చంద్రశేఖర్**

**వైష్ణవి రైస్ మిల్లు ఆకస్మికంగా తనిఖీ**

**మిర్యాలగూడ, మే 13,( ప్రజాజ్యోతి ):**

రైస్ మిల్లర్లు దాన్యం లారీలను వెంటనే దింపుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ ఆదేశించారు .బుధవారం ఆయన మిర్యాలగూడ లోని వైష్ణవి రైస్ మిల్లును ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు.ట్రక్ సీట్లు, ఆన్ లోడ్ ప్రక్రియను పరిశీలించారు. ప్రతిరోజు కనీసం 10 లారీల ధాన్యం ను దింపుకోవాలని ఆదేశించారు. వచ్చిన ట్రక్ సీట్లు అన్నింటిని వెంట వెంటనే పంపించడమే కాకుండా, టాబ్ ఎంట్రీ నూటికి నూరు శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు .ఈ సందర్భంగా మిల్లుల వద్ద నియమించిన పోలీసు, జిపిఓ ఇతర అధికారులు సిబ్బందితో మాట్లాడి ధాన్యం ఆన్లోడ్ పరిస్థితులను అడిగి



తెలుసుకున్నారు.కలెక్టర్ వెంట మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.



## మాటూరులో కేంద్ర బృందం పర్యటన

**ఆలేరు మే 13 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామంలో ఉపాధి హామీ పనులను కేంద్ర ప్రత్యేక అధికారిని జిల్లా డిఆర్డిఓ నాగిరెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామంలో జరుగుతున్న పనుల నాణ్యతను పరిశీలించరూ. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జన్నే సిద్ధులు, ఎంపీడీవో ఇందిరా, ఏపీవో గోవర్ధన్, టెక్నికల్ అసిస్టెంట్ మంగమ్మ, పంచాయతీ కార్యదర్శి సాయిరాం, కారోబార్ శ్రీకాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ తదితరులు పాల్గొన్నారు.



# రైతులు అధైర్య పడవద్దు...జిల్లా యంత్రాంగం అండగా ఉన్నది

## మిల్లర్లు వరి ధాన్యం సేకరణ,దిగుమతిలో వేగంగా పనిచేయాలి

## ఇతర శాఖల సమన్వయంతో వరి ధాన్యం రవాణాకు వాహనాలను సమకూరుస్తున్నాము

## సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 13(ప్రజాజ్యోతి):**

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుండి వరి ధాన్యాన్ని మిల్లర్లకు చేర్చడం కోసం రవాణా వాహనాలను సమకూర్చడంలో భాగంగా ఈరోజు సూర్యాపేట రూరల్ పరిధి జాతీయ రహదారి 65 పై టేకుమట్ల వద్ద ట్రాన్స్పోర్ట్ శాఖ, రెవెన్యూ, సివిల్ సప్లై శాఖల అధికారుల సమన్వయంతో లారీల యజమానులతో, డ్రైవర్లతో మాట్లాడి వరి ధాన్యాన్ని త్వరితగతిన మిల్లులకు చేరవేయాలని, దీనికోసం లారీ డ్రైవర్లు యజమానులు సహకరించాలని సూర్యాపేట జిల్లా ఎస్పీ కోరారు.అనంతరం చివ్వెం మండల పరిధి జాతీయ రహదారి వెంట ఉన్న నవరత్న ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ నందు ధాన్యం దిగుమతి,సేకరణను అధికారులతో కలిసి ఎస్పీ పరిశీలించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అకాల వర్షాల వల్ల కల్లాలలో వరి ధాన్యం తడిచి రైతులకు నష్టం వాటిల్లే అవకాశం ఉన్నందున మిల్లర్లు వారి ధాన్యం సేకరణ, దిగుమతిలో వేగం పెంచాలని, ఎక్కువ మొత్తంలో వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని సూచించారు, చిన్న తరహా మిల్లర్లు కూడా వరి ధాన్యం సేకరణకు ముందుకు రావాలని కోరారు. ఫార్ బాయిల్డ్ రైస్ మిల్ నందు హమాలీలతో మాట్లాడి వేగంగా ధాన్యాన్ని దిగుమతి చేయాలని కోరారు.రైతన్నలకు జిల్లా యంత్రాంగం అండగా ఉన్నది, ఆందోళన చెందవద్దు అని సూచించారు.జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో రోడ్ ట్రాన్స్పోర్ట్ శాఖ రెవెన్యూ సివిల్ సప్లై శాఖలతో సమన్వయంగా పోలీసులు పనిచేసి రవాణా వాహనాలను లారీలను సమకూర్చడం



జరుగుతుందని అన్నారు.అకాల వర్షాల వల్ల వరి ధాన్యం తడవకుండా జాగ్రత్త పడాలని ఎండ వేడిమి ఎక్కువగా ఉన్నందున ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో వసూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్,రోడ్ ట్రాన్స్పోర్ట్ అధికారి అధికారులు,సూర్యాపేట డిఎస్పి ప్రసన్నకుమార్,స్థానిక ఎస్సైలు బాలు నాయక్, మహేశ్వర్,తన శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎస్ పి,కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

## రైతులకు ఇబ్బందులు లేకుండా ధాన్యం సేకరణ చేపట్టాలి

## సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి మే 13 (ప్రజాజ్యోతి):**

సూర్యాపేట జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని మరియు రైతులకు ఎక్కడా ఇబ్బందులు కలగకుండా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు.బుధవారం ఆయన రామకోటి తండ,చివ్వెంల మండలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు మిల్లర్లు ధాన్యం దిగుమతిలో జాప్యం చేయకూడదని సూచించారు.కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేలా రవాణా సౌకర్యాలను పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.తరుగు పేరుతో రైతులను ఇబ్బంది పెడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట డీఎస్ఓ మోహన్ బాబు,తహసిల్దార్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రతినిధులు కృషి చేయాలి

## శాసన మండలి చైర్మన్ గుత్త సుఖేందర్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

మంగళవారం నల్గొండ టిటిడిసి లో నియోజకవర్గ స్థాయి సర్పంచులు, కార్పొరేటర్లు మరియు ప్రజాప్రతినిధులకు విద్యపై ఏర్పాటుచేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎక్కడైతే విద్య ఉంటుందో అక్కడ అభివృద్ధి జరుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో 8 శాతం విద్య కోసం కేటాయిస్తున్నదని




తెలిపారు. ప్రతి సర్పంచ్, కార్పొరేటర్ నెలకు కనీసం ఒకసారి ప్రభుత్వ పాఠశాలను సందర్శించి విద్యా బోధన, మౌలిక వసతులపై పర్యవేక్షణ చేయాలని సూచించారు. రాష్ట్రంలో 23 వేల ప్రభుత్వ



పాఠశాలల్లో 19 లక్షల మంది విద్యార్థులు చదువుతుండగా, 12 వేల ప్రైవేట్ పాఠశాలల్లో 39 లక్షల మంది విద్యార్థులు ఉన్నారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో ఒక ఉపాధ్యాయుడికి 30 మంది విద్యార్థులు ఉండాల్సి ఉన్నా ప్రస్తుతం 15 మంది మాత్రమే ఉన్నారని తెలిపారు. గతంలో టీచర్లు గ్రామాల్లోనే ఉండి విద్యార్థులతో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేవారని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదన్నారు.ప్రభుత్వం విద్య కోసం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తోందని, విద్యా కిట్లు, యూనిఫామ్‌లు, స్కాలర్‌షిప్‌లు అందజేస్తోందని తెలిపారు. ప్రభుత్వం 20 వేల కోట్ల రూపాయల వ్యయంతో 100 ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను నిర్మిస్తున్నదని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలను పెంచేందుకు ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యం




గావిద్యా వారోత్సవం నిర్వహించడం జరుగుతున్నదని, ఇందులో భాగంగా నియోజకవర్గ స్థాయిలో సర్పంచులు, కార్పొరేటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. విద్యను అందరికీ చేరువ చేసిన మహనీయులు సావిత్రిబాయి పూలే, జ్యోతిరావు పూలేలను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. పాఠశాలలు, ఉన్నత పాఠశాలలు, కళాశాలల అభివృద్ధికి ప్రత్యేక బడ్జెట్ కేటాయిస్తోందని తెలిపారు. జిల్లాలో ఇటీవల నిర్వహించిన పదో తరగతి పరీక్షల్లో 98.47 శాతం ఉత్తీర్ణత సాధించామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు ఐఐటీ కోచింగ్ కూడా అందిస్తున్నదని వెల్లడించారు.జిల్లాలో 43 పీఎం శ్రీ పాఠశాలల్లో ల్యాబ్‌లు, ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో యూనిఫామ్‌లు, పుస్తకాలు వంటి సౌకర్యాలు ఉచితంగా అందిస్తున్నందున బడిబాట కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ప్రవేశాలు పెరుగుతున్నాయని చెప్పారు.పదో తరగతిలో ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహిస్తూ వారి భవిష్యత్తుకు దోహదం చేస్తున్నదని తెలిపారు. క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించి ఈ విద్యా సంవత్సరంలో ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందేలా అందరూ కలిసి పనిచేయాలని కలెక్టర్ కోరారు. నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం విద్య కోసం ఎన్నో నిధులను కేటాయిస్తున్నదని, విద్యతో సమాజంలో మార్పు వస్తుందని, పేద విద్యార్థులకు ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. ప్రైవేట్ పాఠశాల కంటే ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం కావాలని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ క్లాస్ లు, ల్యాబ్స్ ఉన్నాయని, తల్లిదండ్రులు ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలను చేర్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో ప్రేమ్ కరణ్ రెడ్డి, జిల్లా విద్యాశాఖ అధికారి బిక్షపతి, డిప్యూటీ మేయర్ అమీర్ అలీ, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, స్థానిక కార్పొరేటర్ పున్నా జ్ఞానేశ్వరి, సర్పంచులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

# బండి భగీరధ్ను వెంటనే అరెస్టు చేయాలి

**బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకుడు పెరుమాల సతీష్**

**పాలకవీడు, మే 13(ప్రజా జ్యోతి ):**

కేంద్ర సహాయక మంత్రి కొడుకు మైనర్ అమ్మాయిని అత్యాచారం చేసి పారిపోవడమనేది చాలా సిగ్గుచేటు అని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర యువజన నాయకులు పెరుమల్ల సతీష్ అన్నారు. బుధవారం రోజు పాలకీడు మండల కేంద్రంలో కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ కుమారుడైన బండి భగీరథ చిత్రపటాలను దహనం చేసి నిరసన వ్యక్తం చేశారు. బండి భగీరథ ఒక మైనర్ అమ్మాయికి మద్యం తాగించి మూడుసార్లు అత్యాచారం చేసి ఆ అమ్మాయిని చిత్రహింసలకు గురి చేయడం చాలా సిగ్గు తప్పిన పని అని అన్నారు. ఈ దేశంలో బిజెపి పార్టీ నాయకులు చెప్పేదేమో సారంగా నీతులు దూరేదేమో సాని కొంపలు అనే సామెతను గుర్తు చేస్తున్నారు అని ఈ బీజేపీ నాయకులని ఎద్దేవా చేశారు. కేంద్ర సహాయక మంత్రి బండి సంజయ్ కుమారుడే అత్యాచారాలకు పాల్పడుతుంటే సామాన్యులు వాళ్ల బాధను ఇక ఎవరికి చెప్పుకుంటారు అని వాపోయారు. సొంత కొడుకుని అదుపులో పెట్టుకోలేని వ్యక్తి ఈ దేశ ప్రజల స్థితిగతులు నీకు ఎం అర్థమవుతాయని అన్నారు. కేంద్రమంత్రి కొడుకే ఐదు రోజుల నుండి కనబడటం లేదు అంటే సామాన్యుల పిల్లలు కనపడకుండా పోతే ఎన్ని నెలలకు, ఎన్ని సంవత్సరాలకు



దొరుకుతారనేది ఒక్కసారి ఈ రాష్ట్ర ప్రజలు ఆలోచించాలి అని అన్నారు. రెండు జాతీయ పార్టీలు కలిసి పనిచేయడం కేవలం ఈ తెలంగాణ రాష్టం లోనే నిరూపితమవుతుందని ఈ బండి భగీరదని అరెస్ట్ చేయకపోవడానికి కారణాలే ఈ రెండు జాతీయ పార్టీల కలయికని అన్నారు. ఇప్పటికైనా ఈ కాంగ్రెస్ ప్రభుత్వ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, బండి భగీరథుని ఎక్కడ ఉన్నా సరే వెంటనే అరెస్టు చేసి జైలుకు తోలాలని లేని పక్షంలో టిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో సర్పంచ్ మంద నాగయ్య ,వెంక రెడ్డి,మరియదాసు, వెంకన్న,నాగేష్, క్రాంతి .వీరబాబు. సిద్దు. రవి వెంకటి, అశోక్,సిద్ధిక్, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తుంది

**ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

**ఆలేరు మే 13 (ప్రజా జ్యోతి)**

రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని పాడి రైతుల అభివృద్ధి కోసం మొదటి డైరీ ఎన్డిడిబి సంస్థల సహకారంతో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని





ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలో ఎన్ డి డి బి ఒప్పందంతో పార్టీ రైతులకు 10 కోట్లు ఆర్థిక సహాయాన్ని అందించే కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడుతూ ఎన్డిడిబి సంస్థల సహకారంతో అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. పాడి పరిశ్రమ గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు వెన్నుముక లాంటిదని రైతులు ఆర్థికంగా మరింత బలోపేతం కావడానికి ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందన్నారు. ఈ నిధులు పాల ఉత్పత్తి పెంపు పశుసంవర్ధక అభివృద్ధి రైతులకు ఆధునిక సౌకర్యాల కల్పనకు ఉపయోగపడతాయని తెలిపారు. రైతులు నాణ్యమైన పాల ఉత్పత్తి చేసి మరింత ఆదాయం పొందిన ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదను రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి ,మదర్ డైరీ డైరెక్టర్లు కలపల్లి శ్రీశైలం, బత్తుల నరేందర్ రెడ్డి, మదర్ డైరీ అధికారులు ప్రజాప్రతినిధులు పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు

# నర్సింగ్ కళాశాల ఏర్పాటు అభినందనీయం

**మార్కెట్ చైర్మన్ రేఖ బాబు రావు**

భువనగిరి,మే (ప్రజాజ్యోతి)భువనగిరిలో మండలం లోని ముత్తిరెడ్డి గూడెం లో 26 కోట్లతో ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవన నిర్మాణానికి శంకు స్థాపన చేసినభువనగిరి ఎమ్మెల్యే,కుంభం అనిల్ కుమార్ రెడ్డికి మార్కెట్ కమిటీ,చైర్మన్ కనకుంట్ల రేఖ బాబు రావు ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి,జిల్లాప్రాంత ఆడ బిడ్డలకు స్థానికంగా నర్సింగ్ విద్యను అందుబా టులోకి తెచ్చిన ఘనత ఎమ్మెల్యే ది అని అన్నారు.



అదే విధంగా ఈ కళాశాల ద్వారా భవిష్యత్తులో జిల్లాకు నైపుణ్యం కలిగిన నర్సులు అందుబాటులో కి వస్తారని అన్నారు. విద్యా,వైద్య రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపిస్తున్నందుకు. అలాగే నర్సింగ్ కళాశాల భువనగిరి ప్రాంత,చరిత్రలో ఒక మైలు రాయిగా నిలిచిపో తుందని భవన నిర్మాణం త్వరగా పూర్తి చేసి,విద్యార్థినులకు అందు బాటులోకి తీసుకురావాలని భువనగిరి నియోజకవర్గన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేయాలనీ అన్నారు.

# ఆలేరు ఎమ్మెల్యే ఐలయ్య చిత్రపటానికి పాలాభిషేకం

**ఆలేరు మే 13 ప్రజా జ్యోతి**

యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలో నల్లగొండ రంగారెడ్డి జిల్లాల మధుర డేరిని ఎన్డి డీబిలో కలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం చొరవతో 10 కోట్ల రూపాయలను పాడి రైతులకు అందించిన ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల సంఘం చైర్మన్ వంగపల్లి శ్రీనివాస్, డైరెక్టర్లు నాయకులు మోహన్ రెడ్డి, మాజీ సర్పంచ్



శ్రీశైలం, పిఎస్ఎస్ వైస్ చైర్మన్ బాలయ్య, పట్టణ అధ్యక్షుడు కొమురయ్య, మాజీ ఉప సర్పంచ్ శ్రీనివాస్, నాయకులు యాదగిరి, ఉప్పలయ్య ,మహేందర్ ,ఇస్తారి, విటల్ ,లింగం, నరసయ్య ,రాజయ్య, సత్యనారాయణ శ్రీశైలం రవీందర్ శ్రీశైలం, స్వామి, అశోక్ , పరశురాములు తదితరులు పాల్గొన్నారు

# ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజా ప్రతినిధులు సహకరించాలి

**హాలియా,మే13(ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రజాప్రతినిధులు సహకరించాలని, నాగార్జునసాగర్ మున్సిపల్ చైర్మన్ స్వర్ణ మానస హాలియా మున్సిపల్ వైస్ చైర్మన్ రాజా రమేష్ యాదవ్ అన్నారు. హాలియా పట్టణంలోని నిర్మల ఉన్నత పాఠశాలలో 99 రోజుల ప్రజాపాలన – ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రత్యేక విద్య వారోత్సవాల సందర్భంగా నాగార్జునసాగర్ నియోజకవర్గంలోని సర్పంచులు కౌన్సిలర్లకు బుధవారం విద్యాశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఒక్కరోజు కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో మండల మున్సిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పించడంతో పాటు వారికి నాణ్యమైన విద్యాబోధన అందే విధంగా ప్రజా ప్రతినిధులు బాధ్యత తీసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం నాణ్యమైన బోధన,మెరుగైన మౌలిక వసతులు,డిజిటల్ తరగతులు విద్యార్థుల సంక్షేమం సమాజ భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ పాఠశాలను మరింత బలోపేతం చేయడానికి పలు కార్యక్రమాలు శ్రీకారం చుట్టిందని తెలిపారు. ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ పాఠశాలలకు సహాయ సహకారాలు అందించడం ద్వారా విద్యార్థుల సంఖ్య పెరుగుతుందని,ప్రభుత్వ విద్యపై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం పెరుగుతుందని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో పెద్దవూర తహసిల్దార్ ఖాసీం, మండల విద్యాధికారులు ముచ్చర్ల శీనయ్య,తరి రాములు, కే.శ్రీనివాస్,యాదగిరి,రవి,వెంకన్న, సర్పంచులు,మున్సిపల్ కౌన్సిలర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, పాల్గొన్నారు.



# తెలంగాణ జల వనరులపై పెరుగుతున్న ముప్పు

### చెరువులను కాపాడాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి

### డ్రోన్ సర్వేలు, జి ఐ ఎస్ మ్యాపింగ్‌తో చెరువులను రక్షించాలని డిమాండ్

### భూగర్భ జలాల సంక్షోభానికి చెరువుల ఆక్రమణలే కారణం

### రాష్ట్ర ప్రభుత్వానికి కీలక సూచనలు చేసిన లా విద్యార్థి

### చెరువుల పరిరక్షణకు జిల్లాల వారీగా ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలి

### చెరువుల రక్షణకు ముందుకొచ్చిన యువ న్యాయ విద్యార్థి నక్క,శ్రీనివాస్

### జల వనరుల రక్షణ రాజ్యాంగబద్ధ బాధ్యత

### ఆర్టికల్ 21, 48-ఏ 51-ఏ( జి ) లను ప్రస్తావిస్తూ ప్రభుత్వానికి ఫిర్యాదు

**పాలకవీడు, మే 13(ప్రజా జ్యోతి ):**

సూర్యాపేట జిల్లా పాలకీడు మండలం శూన్యపహాడ్ గ్రామానికి చెందిన నల్లగొండ అరోరా లా కాలేజ్ విద్యార్థి నక్క శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్రంలోని చెరువులు, కుంటలు, ప్రభుత్వ జల వనరులపై జరుగుతున్న ఆక్రమణలను అరికట్టాలని కోరుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, హైడ్రా కమిషనర్, రెవెన్యూ శాఖ, ఇరిగేషన్ ఌ సిఏడి శాఖ, రాష్ట్ర మానవ హక్కుల కమిషన్, తెలంగాణ హైకోర్టు లీగల్ సర్వీసెస్ అథారిటీకి బుధవారం నాడు అత్యవసర ఫిర్యాదు చేశాడు. ఈ ఫిర్యాదు వ్యక్తిగత ప్రయోజనం కోసం కాకుండా, తెలంగాణ రాష్ట్ర ప్రజల భవిష్యత్ నీటి భద్రత, పర్యావరణ పరిరక్షణ, ప్రభుత్వ జల వనరుల సంరక్షణ దృష్ట్యా ప్రజాప్రయోజన అంశంగా సమర్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఫిర్యాదులో తెలంగాణ రాష్ట్రంలో గ్రామీణ జీవన విధానానికి ప్రాణాధారమైన చెరువులు, కుంటలు, వాగులు, ఇతర జల వనరులు రోజురోజుకు అక్రమ ఆక్రమణలకు గురవుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. చెరువులు కేవలం నీటి నిల్వ కేంద్రాలు మాత్రమే కాకుండా భూగర్భ జలాల పునరుత్పత్తి, వర్షపు నీటి నిల్వ, పశువులు--పక్షులు--వన్యప్రాణుల జీవనాధారం, గ్రామీణ పర్యావరణ పరిరక్షణకు కీలకమని పేర్కొన్నారు.ప్రస్తుతం జరుగుతున్న ఆక్రమణల వల్ల భూగర్భ జలాలు తగ్గిపోవడం, రైతులు సాగునీటి కొరతతో ఇబ్బందులు ఎదుర్కోవడం, పశువులు, వన్యప్రాణులకు తాగునీటి సమస్యలు ఏర్పడడం, వర్షాకాలంలో వరద ముప్పు పెరగడం వంటి తీవ్రమైన పరిణామాలు చోటుచేసుకుంటున్నాయని తెలిపారు. అదేవిధంగా ప్రభుత్వ భూములు అక్రమంగా వ్యక్తుల ఆధీనంలోకి వెళ్తుండడం వల్ల భవిష్యత్ తరాలకు తీవ్రమైన నీటి




సంక్షోభం ఏర్పడే ప్రమాదం ఉందని హెచ్చరించారు.
తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన మిషన్ కాకతీయ ప్రధాన లక్ష్యం చెరువుల పునరుద్ధరణ, పరిరక్షణ అయినప్పటికీ, కొన్ని ప్రాంతాల్లో అధికారుల నిర్లక్ష్యం, స్థానిక ప్రభావశీలుల జోక్యంతో చెరువుల ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్ ప్రాంతాలు ఆక్రమణకు గురవుతున్నాయని ఆయన పేర్కొన్నారు.
ఈ నేపథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా చెరువులపై ప్రత్యేక సర్వే నిర్వహించడం, ఎఫ్ టి ఎల్, బఫర్ జోన్‌లను అధికారికంగా గుర్తించడం, ఆక్రమణలను తొలగించడం, బాధ్యులైన అధికారులపై చర్యలు తీసుకోవడం, ప్రతి జిల్లాలో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయడం, డ్రోన్ సర్వే, జిఐఎస్ మ్యాపింగ్ ద్వారా చెరువుల సరిహద్దులను, డిజిటల్ రికార్డులుగా భద్రపరచడం వంటి పలు కీలక డిమాండ్లను ఆయన ప్రభుత్వానికి సూచించారు.అదేవిధంగా గ్రామ స్థాయిలో చెరువుల పరిరక్షణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, జల వనరుల రక్షణ కోసం ప్రత్యేక హెల్ప్‌లైన్, ఫిర్యాదు వ్యవస్థ ఏర్పాటు చేయాలని కోరారు.

# నేపాల్ మరియు ఇతర రాష్ట్రాల వారితో జాగ్రత్తగా ఉండండి

**భువనగిరి,మే 13**

(ప్రజాజ్యోతి)యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్పీఅక్షాంష్ యాదవ్,సూచనల మేరకు, ఇటీవల హైదరాబాద్ లో జరిగిన వరుస సంఘటన నేపథ్యంలో బుధవారం భువనగిరి పట్టణంలో షాపులు,మరియు హోటల్లు రిసార్ట్ ల వద్ద గల నేపాల్ బీహార్,ఒరిస్సా జార్ఖండ్ మరియు,ఇతర రాష్ట్రాలకు





సంబంధించిన పని చేయు వ్యక్తుల,యొక్క సమాచా రాన్ని సేకరించడం జరిగింది.. వీరి యొక్క నేర చరిత్రను కూడా చెక్ చేయడం జరిగింది. తదుపరి ఇట్టి వ్యక్తుల యొక్క సమాచారాన్ని ఆటోమేటెడ్ ఫింగర్ ప్రింట్ ఐడెంటి ఫికేషన్ సిస్టం లో నమోదు చేయడం జరిగింది.ఈ సందర్భంగా పట్టణ ఇన్స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ థంబ్ ఐడెంటిఫికేషన్ చేయడం వలన ఈ వ్యక్తులు భవిష్య త్తులో,ఎటువంటి నేరాలకు పాల్పడిన వారి యొక్క వేలిముద్రల ద్వారా గుర్తించ డం సులభం అవుతుందని అన్నారు.అంతే కాకుండా వీరి యొక్క బంధువుల వివరాలు, స్థానికతకు సంబంధించిన అంశాలు కూడా సేకరించడం జరిగిందని మీడియా కు తెలిపారు.అలాగే భువనగిరి పట్టణ ప్రజలకు విజ్ఞప్తి ఎవరినైనా వ్యక్తులను పనిలోకి చేర్చుకునే ముందు వారిని పోలీస్ స్టేషన్ తీసుకు వస్తే వారి,యొక్క నేరచరిత్ర వివరాలను చెక్ చేసి మీకు క్లియరెన్స్ ఇవ్వడం జరుగు తుందని అంతేకాకుండా భవిష్యత్తులో వారు నేరాలకు పాల్పడినచో గుర్తించడం సులభతరం అవుతుందని అందరు జాగ్రత్తగా ఉండాలని అనుమానస్పదంగా ఎవరైనా కనిపిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని కోరారు.

# దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత

**-మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి**

నాంపల్లి,మే,13(ప్రజాజ్యోతి): దైవ చింతనతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని మునుగోడు నియోజకవర్గం శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. బుధవారం నాంపల్లి మండలంలోని వడ్డేపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామాంజనేయ స్వామి ధ్వజస్తంభం, నవగ్రహ వినాయక ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి



ఆశీస్సులు పొందారు. ఎమ్మెల్యేకు పాలకవర్గం ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీపీ పూల వెంకటయ్య, ఆలయ చైర్మన్ వట్టికోటి యాదయ్య, వైస్ చైర్మన్ బుషిపాక శాంతి కుమార్, మండల రైతు బంధు సమితి కన్వీనర్ ఏడుదొడ్ల రవీందర్ రెడ్డి, గ్రామ సర్పంచ్ జంపాల లక్ష్మి సైదులు, నాయకులు ,ఆలయ కమిటీ సభ్యులు ,పాలకవర్గ సభ్యులు, గ్రామస్థులు, పాల్గొన్నారు.

# మంత్రి సహకారంతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన

**హుజూర్ నగర్ మే 13 (ప్రజా జ్యోతి)**

హుజూర్ నగర్ పట్టణం 5వ వార్డులో గల హిందూ స్మశాన వాటికలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు దివంగత భాస్కరుని రామారావు ప్రజల సౌకర్యార్థం చేసిన అభ్యర్థన మేరకు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహకారంతో ఈ అభివృద్ధి పనులు ప్రారంభించారు. మొత్తం 21 లక్షల రూపాయల వ్యయంతో స్మశాన వాటికలో సీసీ రోడ్లు, ఫ్లోరింగ్‌తో పాటు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. అంతిమ యాత్ర సమయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వసతులు అందించడమే ప్రధాన ఉద్దేశ్యం. సీనియర్ నాయకుడి సేవలను స్మరిస్తూ ప్రజా ప్రయోజనార్థం చేపట్టిన ఈ కార్యక్రమం ఆదర్శనీయమని నాయకులు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఛైర్మెన్, వైస్ ఛైర్మెన్, కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, కాలనీ పెద్దలు పాల్గొన్నారు.



# నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు పూర్తి చేయాలి

## ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించి, పలు సూచనలు చేసిన జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

**హుజూర్ నగర్ మే 13 (ప్రజా జ్యోతి)**



ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో ఎలాంటి అవకతవకలు లేకుండా



లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. బుధవారం హుజుర్నగర్ నియోజకవర్గ కేంద్రంలోని రామస్వామి గుట్టవద్ద 110 ఎకరాలలో నిర్మిస్తున్న 2,160 ఇందిరమ్మ ఇండ్ల మోడల్ హౌసింగ్ కాలనీని త్వరలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించిన నున్న నేపథ్యంలో రామస్వామి గుట్ట వద్ద నిర్మించిన మోడల్ హౌసింగ్ కాలనీని, ఎలక్ట్రిసిటీ, స్ట్రీట్ లైట్, గ్రీనరీ, త్రాగునీరు, పైలాన్ స్తూపం పనులను కలెక్టర్ పరిశీలించి మిగిలి పోయిన పనులను త్వరితగతిన నాణ్యతతో పూర్తి చేయాలని వేసవికాలంలో ఎండలు ఎక్కువగా ఉన్నందు వలన గ్రీనరీలో నాటిన మొక్కలకు నీరు అందించి మొక్కలు ఎండిపోకుండా చూడాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాసులు హౌసింగ్ పీడీ సిద్ధార్థ, మిషన్ భగీరథ ఈఈ అరుణాకర్ రెడ్డి, తహసిల్దార్ కవిత సంబంధిత శాఖల అధికారులు గుత్తేదారులు తదితరులు పాల్గొన్నారు.

# అడుగులకు అండగా నిలిచిన "లయన్స్ క్లబ్"

## 30 మంది వికలాంగులకు వీల్ చైర్ల పంపిణీ

**భూదాన్ పోచంపల్లి, మే 13 (ప్రజాజ్యోతి)**

పట్టణ కేంద్రంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో, పీపుల్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సహకారంతో నిర్వహించిన వీల్ చైర్ల పంపిణీ కార్యక్రమం భావోద్వేగభరితంగా సాగింది. నడవడానికి ఇబ్బందులు పడుతున్న 30 మంది వికలాంగులకు వీల్ చైర్లు అందించడంతో వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. కొంతకాలంగా ఇతరుల సహాయంపై ఆధారపడుతున్న లబ్ధిదారులు వీల్ చైర్లు అందుకున్న తర్వాత భావోద్వేగానికి లోనై నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ తడక



వెంకటేశ్వర్లు, లయన్స్ డిస్ట్రిక్ట్ గవర్నర్ మదన్మోహన్ రేపాల, డిస్ట్రిక్ట్ గవర్నర్ (ఎలెక్ట్) కె.వి. ప్రసాద్, ఫస్ట్ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ (ఎలెక్ట్) సతీష్ కుమార్ కోడె, జోన్ చైర్మన్ డాక్టర్ ఝాన్సీ రాణి పసలపూడి, జిఏటి ఏరియా లీడర్ గోపాల్ రావు ఆవుల పాల్గొని లబ్ధిదారులకు వీల్ చైర్లను అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, సమాజంలో సహాయం అవసరమైన వారికి అండగా నిలవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. దివ్యాంగులకు చేయూతనివ్వడం అంటే వారి జీవితాల్లో కొత్త ఆశలను నింపడమేనని తెలిపారు. లయన్స్ క్లబ్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని కొనియాడారు. వీల్ చైర్లు అందుకున్న పలువురు లబ్ధిదారులు స్పందిస్తూ, "ఇప్పటివరకు కదలడానికి చాలా ఇబ్బందులు పడ్డాం.. ఇప్పుడు మాకు కొత్త జీవితం లభించినట్లుంది" అంటూ భావోద్వేగానికి గురయ్యారు. కార్యక్రమానికి సహకరించిన ఐసీఎం ప్రెసిడెంట్ జెస్సీ పాల్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ పోచంపల్లి అధ్యక్షులు ముస్కూరి నరసింహ, ప్రధాన కార్యదర్శి రాపోలు వేణు, కోశాధికారి కర్నాటి నరసింహ, మంగళపల్లి రమేష్, గంజి బాలరాజు, డాక్టర్ సీత భాస్కర్, దుద్యాల రామకృష్ణ, ఏలే హరీష్ శంకర్, కూరపాటి స్వామి, బండారు లక్ష్మయ్య, రచ్చ భాస్కర్, బోద్దుల పాండు, భోగ రమేష్, గడ్డం నవీన్, సంఘం నవ కుమార్ పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ నూతన ఎస్సైగా నరేష్ బాధ్యతల స్వీకరణ

**హుజూర్ నగర్ మే 13(ప్రజా జ్యోతి)**

హుజూర్ నగర్ పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా చలికంటి నరేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రతల పరిరక్షణకు కృషి చేస్తానని అసంఘిక కార్యక్రమాలు పాల్పడే వారిపై దృష్టి సారిస్తామన్నారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన మోహన్ బాబు విఆర్ కు అటాచ్ అయ్యారు. గరిడేపల్లి నుండి బదిలీపై వచ్చిన ఆయనకు సిబ్బంది స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.




# జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**చిట్యాల మే 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):**

జర్నలిస్టుల సమస్యలు టియుడబ్ల్యూజే (ఐజేయు) సంఘం వల్లే పరిష్కారం అవుతాయని జర్నలిస్టులంతా తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) లో సభ్యత్వం తీసుకోవాలని ఆ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఏళ్ల బయన్న అన్నారు. నల్లగొండ జిల్లా చిట్యాల మున్సిపాలిటీ కేంద్రంలో బుధవారం జరిగిన యూనియన్ మండల శాఖ సర్వసభ్య సమావేశం మరియు సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జిల్లా క్లబ్ కార్యదర్శి పెద్ది నరేందర్ తో కలిసి పాల్గొని మాట్లాడారు. రాష్ట్రం నుండి మండల కేంద్రాల వరకు పనిచేసే జర్నలిస్టులకు అధిక సంఖ్యలో అక్రిడియేషన్ కార్డుల మంజూరుకు ఎనలేని కృషి చేసిన సంఘం టీయుడబ్ల్యూజే (ఐజెయు) అని అన్నారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల కోసం సంబంధిత మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో యూనియన్ నాయకులు మంతనాలు జరుపుతున్నారని, త్వరలోనే



అర్హులైన జర్నలిస్టులందరికీ ఇండ్లు, ఇళ్ల స్థలాలు మంజూరవుతాయన్న ఆశాభావాన్ని ఆయన వ్యక్తం చేశారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం సమస్యల పరిష్కారంలో తమ యూనియన్ ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటుందని అన్నారు. జిల్లా వ్యాప్తంగా చేపడుతున్న సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొని జర్నలిస్టులందరూ సభ్యత్వాలను స్వీకరించాలని బయన్న విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల శాఖ అధ్యక్ష కార్యదర్శులు మెండే వెంకన్న, పోకల కరుణాకర్, కోశాధికారి చెరిపల్లి శ్రీనివాసులు, నాయకులు మిరియాల ప్రకాష్, ఏళ్ల వెంకన్న, కూనూరు మధు, అమరోజు వెంకన్న, జిట్ట మల్లేష్, సురేపల్లి సూర్యనారాయణ, పాల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడంలో సర్పంచులు ముందుండాలి

**మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్**

**చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు**

**హుజూర్ నగర్ మే 13 (ప్రజా జ్యోతి)**

ప్రభుత్వ పాఠశాలలు బలోపేతం చేయడంలో సర్పంచులు ముందుండాలనీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్ వైస్ చైర్మన్ తన్నీరు మల్లికార్జున రావు అన్నారు. బుధవారం విద్యాశాఖ వారోత్సవాల్లో భాగంగా హుజూర్నగర్ మండల విద్యాధికారి సైదా నాయక్ అధ్యక్షత నిర్వహించిన సర్పంచులు వార్డు కౌన్సిలర్ల కార్యశాలను వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో అందించే నాణ్యమైన విద్యను, సౌకర్యాలను వినియోగించుకొని తెలంగాణ సమాజం సుందరంగా నిర్మించడంలో సర్పంచులు క్రియాశీలకంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖ మంత్రిగా విద్యారంగాన్ని సమూలంగా మార్చాలన్న ఆశయంతో ఈ విద్యా సంవత్సరం నుంచి 100 తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల లో సౌకర్యాలు కల్పించడంలోనూ, విద్యార్థులను బడిలో చేర్పించడంలోనూ సర్పంచులు ముందు వరుసలో ఉండి ప్రతి గ్రామాన్ని ఆదర్శంగా తయారు చేయాలని వారు పిలుపునిచ్చారు. రాబోయే నెల రోజులపాటు సాగనున్న బడిబాట కార్యక్రమం ద్వారా బడి ఈడు పిల్లలందరినీ బడిలో చేర్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు నమోదును పెంచాలని కోరారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాధికా దేశ్ ముఖ్, సూర్యాపేట జిల్లా సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు గుండు రామాంజిగౌడ్, మండల విద్యాధికారులు భూక్యా సైదా నాయక్, ఛత్రు నాయక్, వెంకటాచారి, కాటయ్య, బాలు నాయక్, శ్రీనివాసరావు, ఫాతిమా, రిసోర్స్ పర్సన్లు కెవి సత్యనారాయణ, గొట్టె శ్రీనివాస్ వివిధ గ్రామాల సర్పంచులు వార్డు కౌన్సిలర్లు పాల్గొన్నారు.



# గ్రామ ప్రజలు అవకాశాన్ని వినియోగించుకోవాలి : సర్పంచ్ యుగంధర్ రెడ్డి

## స్థానిక యువతకు ఉపాధి దిశగా కొత్త అడుగు

**కొండమల్లేపల్లి, మే 13,(ప్రజాజ్యోతి):**

మండల కేంద్రంలోని మేజర్ గ్రామపంచాయతీ పరిధిలో నూతనంగా నిర్మించిన వ్యాపార సముదాయంలోని నాలుగు షాపులను గ్రామ





సర్పంచ్ యుగంధర్ రెడ్డి ప్రారంభించారు. జేబీ రోడ్డులో ఏర్పాటు చేసిన ఈ షాపులు స్థానిక వ్యాపారులకు అనుకూలంగా ఉండేలా నిర్మించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ ప్రజలకు ఉపాధి, వ్యాపార అవకాశాలు పెంచే లక్ష్యంతో ఈ షాపులను అందుబాటులోకి తీసుకువచ్చామని చెప్పారు. ఆసక్తి ఉన్న వారు షాపులను అద్దెకు తీసుకుని తమ వ్యాపారాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఈఓ డాకు నాయక్, ఉపసర్పంచ్ భర్త పద్మ వెంకటయ్య, వార్డు సభ్యులు ఊరే నరేష్, బిజిలి లింగం, బత్తుల మమత విజయ్, ముచ్చర్ల మాధవి, కరుణాకర్, మౌలానా, పర్వత కొండల్, వస్కల స్వప్న శ్రీను, అందుగుల పూజ వెంకటేష్, వస్కల బక్కులయ్య, గ్రామ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల రక్షణ కొరకు దేవుడు అంతర్యామి - శ్రీ త్రిదిండి చిన్న జీయర్ స్వామి

### - కార్యక్రమంలో పాల్గొన్న మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి, ఎమ్మెల్యే జై వీర్ రెడ్డి,ఎమ్మెల్సీ కోటిరెడ్డి

**హాలియా,మే13(ప్రజా జ్యోతి)**

ప్రజల రక్షణ కొరకు దేవుడు అంతర్యామి చిన్న ఫోటో విగ్రహము గుడి ఇంటిలోనైనా ఉండి ప్రజలను కాపాడుతాడని శ్రీ త్రిదిండి రామానుజ చిన్న జీయర్ స్వామి అన్నారు. బుధవారం హాలియాలో శ్రీ సీతా సమేత రామచంద్రస్వామి మహా పట్టాభిషేకం కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ దేవుడు మనకోసం ఆలయంలో విగ్రహ రూపంలో ఉంటాడన్నారు. భక్తుల ఆరాధన అందుకోవడం కోసం శ్రీరాముడు మన మధ్యనే ఉంటాడని,మనకు ఎంత ప్రేమ ఉంటే అంత ప్రేమ చూపిస్తాడని చెప్పారు. దేవుడు పై ప్రేమ విశ్వాసంతో వివిధ రూపాలను ప్రదర్శిస్తూ ఇంత పెద్ద ఎత్తున హాజరైన మీకు మంగళ శాసనములన్నారు. ఉదయము పూజారుల ఆధ్వర్యంలో పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం భక్త జన సందోహం మధ్య సీతారామచంద్రస్వామి పట్టాభిషేకం దూదిమెళ్ళ కృష్ణమాచార్యులు,భద్రాచలం దేవస్థాన వేద పండితులు ఆధ్వర్యంలో రాముడి విశిష్టతను తెలియపరుస్తూ మహా పట్టాభిషేకాన్ని స్వామివారికి చిట్టిప్రోలు పద్మ యాదగిరి దంపతులు సమర్పించిన వెండి ఆభరణాలను అలంకరించి కన్నుల పండుగగా చేశారు. 1300 మంది భజన కళాకారులకు పోటీలు నిర్వహించి గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. శోభాయాత్ర అనంతరం మహిళలకు కుందూరు జానారెడ్డి సతీమణి సుమతి చేతుల మీదుగా చీరలను పంపిణీ చేశారు. పట్టాభిషేకాన్ని తిలకించేందుకు వచ్చిన భక్తులకు పాలకమండలి సభ్యులు మహా అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మాజీ సిఎల్పీ నేత కుందూరు జానారెడ్డి,ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి,ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి,రామాలయం చైర్మన్ మేడేపల్లి మోహన్ రావు, మున్సిపల్ చైర్మన్ చింతల చంద్రారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, వైస్ చైర్మన్ రాజా రమేష్




యాదవ్,విల్లర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు చిట్టిప్రోలు యాదగిరి,కౌన్సిలర్లు చెరుపల్లి ముత్యాలు,చిట్టిప్రోలు శ్రీదేవి కరుణాసాగర్,వర్కాల సుధాకర్ రెడ్డి,పేలపూడి బాలకృష్ణ,చలమల వెంకట్ రెడ్డి,కొమ్మనబోయిన శేఖర్, శ్రీనివాస్ గుప్తా,రవీందర్,అరుణ, రామేశ్వరి,శోభ పూజారులు వెంకటాచార్యులు, రమణాచార్యులు,హేమంత్ చార్యులు,భీష్మాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

### ఆధ్యాత్మిక పట్టణముగా హాలియా

### - ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

ఆధ్యాత్మిక పట్టణముగా హాలియాలోని దేవాలయాలు విరజిల్లుతున్నాయని అందులో రామాలయం,ఆంజనేయ స్వామి ఆలయంలో శోభాయమానంగా మహా పట్టాభిషేక ఉత్సవాన్ని కనుల పండుగగా నిర్వహించడం అభినందనీయమన్నారు.



ఆధ్యాత్మికత ద్వారా వ్యక్తులు క్రమశిక్షణ తో మెలిగి జీవితంలో ఉన్నత స్థితికి చేరవచ్చన్నారు. భారీ ఎత్తున మహిళలు వివిధ గ్రామాల నుంచి తరలివచ్చి తమ నైపుణ్యాన్ని ప్రదర్శిస్తూ ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొనడం విశేషమన్నారు. సాయంత్రం స్వామివారి శోభాయాత్ర పురవీధుల్లో నిర్వహించారు.

# నందికొండలో 14వ తేదీ నుండి ఇంటింటి గణన

### - నందికొండ మున్సిపల్ కమిషనర్

**నాగార్జునసాగర్ మే 13 ప్రజా జ్యోతి**

మున్సిపాలిటీ పరిధిలో నిర్వహిస్తున్న హౌస్ లిస్టింగ్ మరియు సెన్సస్ ప్రక్రియలో ప్రజలంతా భాగస్వాములు కావాలని నందికొండ మున్సిపల్ కమిషనర్ పిలుపునిచ్చారు,బుధవారం నందికొండ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడురు,పట్టణ పరిధిలో ఈ నెల 11వ తేదీ నుంచే హౌస్ లిస్టింగ్ పనులు ప్రారంభించామని తెలిపారు,గడిచిన మూడు రోజులుగా (మే 11, 12, 13) క్షేత్రస్థాయిలో ఇళ్లను గుర్తించడం,హెచ్.ఎల్.బి,మ్యాపులను రూపొందించే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి,ఈ ప్రక్రియ ముగియగానే, మే 14వ తేదీ (గురువారం) నుండి ఇంటింటి గణన మొదలవుతుంది అని ఆయన వివరించారు. గణన కోసం వచ్చే అధికారులకు ప్రజలు పూర్తిస్థాయిలో సహకరించాలని కమిషనర్ కోరారు,మీ ఇంటికి వచ్చే సెన్సస్ అధికారులు అడిగే ప్రశ్నలకు నిజాయితీగా,ఖచ్చితమైన సమాచారాన్ని తెలియజేయండి. మీరు ఇచ్చే వివరాలు అత్యంత గోప్యంగా ఉంచబడతాయి,కాబట్టి ఎవరూ



ఎలాంటి సందేహాలు పెట్టుకోవద్దు అని ఆయన ప్రజలకు భరోసా ఇచ్చారు. అదేవిధంగా ప్రభుత్వ పథకాల రూపకల్పనకు, మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు ఈ గణన డేటా ఎంతో ఉపయోగపడుతుందని కమిషనర్ పేర్కొన్నారు. ఎవరూ తప్పుడు సమాచారం ఇవ్వకూడదని,అధికారులకు అవసరమైన సహకారాన్ని అందించి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## నూతన ఫర్టిలైజర్ షాపును ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు

**చండూరు మే 13 (ప్రజాజ్యోతి):-**

చండూరు మున్సిపాలిటీ పరిధిలో ఎస్ బి ఐ బ్యాంకు పక్కన నూతనంగా సూర్య ఆగ్రో ఏజెన్సీస్ సీడ్స్ అండ్ పెస్టిసైడ్ షాపును బుధవారం రోజున ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన విత్తనాలు పురుగుల మందులు ఎరువులు అందించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో చండూరు నాయకులు హైమద్ రైతులు నాతాల బక్కారెడ్డి నాతాల అంజిరెడ్డి కొల్లు మల్లారెడ్డి దోనాల వెంకట్ రెడ్డి గాదే నారాయణరెడ్డి గంటే కంపు అశోక్ ఏపూరి లింగయ్య ఆకులపల్లి ఇంద్రయ్య గురుజాల ముత్తయ్య రంగునేని కిరణ్ రావు మండల కృష్ణ జెట్టి శంకర్ నరాముల వెంకన్న బత్తుల జలంధర్ దామర యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



# బాధితుడు కుటుంబానికి ఆర్థిక సహాయం

**మునుగోడు, మే, 13, (ప్రజా జ్యోతి )**

మునుగోడు పట్టణ కేంద్రానికి చెందిన పందులగిరి అనారోగ్యంతో మరణించడం జరిగింది ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు ఆరేళ్ల సైదులు వారి ఇంటికి వెళ్లి వారి పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి కుటుంబ పరిస్థితులు స్థితిగతులు అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు భరోసా ఇస్తూ తమ వంతు సహాయంగా రూ.5000/ అందజేశారు ఈ కార్యక్రమంలో దుబ్బ గోపాల్ పందుల పర్వతాలు పందుల అశోక్ పందుల సైదులు పందుల పాపయ్య సునీల్ సులేమాన్ బోయపర్తి యాదయ్య నారపాక గాలి బాబు పందుల బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు



# బొడ్రాయి పండుగా మహోత్సవాలు ప్రశాంత వాతావరణం నిర్వహించుకోవాలి.

నాగారం మే 13 ప్రజా జ్యోతి.



బొడ్రాయి పండుగా మహోత్సవాలు ప్రశాంత వాతావరణం లో నిర్వహించుకోవాలని గ్రామ సర్పంచ్ వంగూరి దామోదర్ అన్నారు. గురువారం శు క్రవారం లో ఈటూర్ గ్రామం లో జరిగే బొడ్రాయి పండుగా మహోత్సవాలు విజయవంతం నిర్వహించి గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరారు.కుల మతాలకు అతీతంగా జరుకొనే పండుగ బొడ్రాయి పండుగా అని అన్నారు.గ్రామ ప్రజలు పాడి పంటలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలి అని గ్రామ దేవతను వేడుకుంటున్నాను అని అన్నారు.

# మోడల్ కళాశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు. - ప్రిన్సిపల్ ప్రసన్న కుమార్

గరిడేపల్లి, మే 13(ప్రజా జ్యోతి):




సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లి గ్రామంలో గల మోడల్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాల కోసం దరఖాస్తులు చేసుకోవాలని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ జె ప్రసన్నకుమారి కోరారు. బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలకు 13వ తేదీ నుంచి దరఖాస్తులు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈనెల 25 వరకు ఆన్లైన్లో అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలోని మొత్తం నాలుగు గ్రూపులలో 120 సీట్లు ఉన్నాయని వాటిలో ఎంపీసీలో 40 సీట్లు, బైపీసీలో 40 సీట్లు, సి ఈ సి లో 40 సీట్లు, ఏసీఈ లో 40 సీట్లు ఉన్నట్లు తెలిపారు. పదవ తరగతి పాసైన విద్యార్థులు అందరూ ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని, విద్యార్థినిలకు హాస్టల్ వసతి ఉన్నట్లు ఆమె తెలిపారు. ఆన్లైన్లో గల వెబ్సైటుకు దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

## టెన్త్ లో 569 కొనసాగించిన గుండమల్ల అక్షిత కు సన్మానం

సంస్థాన్ నారాయణపురం,

మే 13, (ప్రజాజ్యోతి) : సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన గుండమల్ల అక్షిత పదవ తరగతిలో 569 మార్కులు సాధించి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో మండల స్థాయిలో మొదటి స్థానాన్ని పొందినందుకు బుధవారం సన్మానం చేశారు. మండల కేంద్రంలోని 13వ వార్డులో అక్షిత ఇంటి వద్ద పలువురు సన్మానం చేశారు. విద్య తోనే వ్యక్తిగతంగా అభివృద్ధి సాధించడమే కాక సమాజాన్ని అభివృద్ధి చేయవచ్చునన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు గుండమల్ల సరిత లింగస్వామి, వార్డు సభ్యుడు మందుల బాలకృష్ణ, మందు గుల శ్రీనివాస్, ఈసం శివకుమార్, గుండమల్ల బలరాం, గుండమల్ల మల్లేష్, అశోక్, ఈసం సైదులు, కట్టా నర్సింగ్ రావు, మందుగుల గంగయ్య, గుండమల్ల హరీష్, మందుగల సత్య లక్ష్మి పాల్గొన్నారు.



# స్వర్ణకారులు, అనుబంధ కార్మికుల కుటుంబాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆదుకోవాలి

## తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్

చిట్యాల మే 13(ప్రజాజ్యోతి ప్రతినిధి):



ప్రధాని మోదీ ప్రకటనతో, సంప్రదాయ వృత్తిగా బంగారు ఆభరణాల తయారీలో నిమగ్నమై ఉన్న స్వర్ణకారులు మరియు వారికి అనుబంధంగా పనిచేస్తున్న వేలాది మంది కార్మికులు ప్రస్తుతం తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కూనూరు సంజయ్ దాస్ గౌడ్ తెలిపారు.బంగారం ధరల పెరుగుదల, ముడి పదార్థాల ఖర్చుల భారము, పనుల కొరత, ఆధునిక యంత్రాల వినియోగం పెరగడం, మార్కెట్లో పోటీ అధికమవడం వంటి కారణాలతో స్వర్ణకారులు మరియు అనుబంధ కార్మికుల ఉపాధి తీవ్రంగా దెబ్బతిన్నదన్నారు. ఈ పరిస్థితుల వల్ల వారి కుటుంబాలు విద్య, వైద్యం, గృహ అవసరాలు మరియు రోజువారీ జీవన వ్యయాలను నిర్వహించడంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. ప్రధాని మోదీ బంగారం కొనుగోలు పై చేసిన ప్రకటన నేపథ్యంలో కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ప్రత్యేక సంక్షేమ చర్యలు చేపట్టి స్వర్ణకారులు, పాలిషింగ్ కార్మికులు, రత్నాల అమరిక కార్మికులు, డిజైన్ కార్మికులు మరియు ఇతర అనుబంధ వృత్తిదారుల కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించాలని సంజయ్ దాస్ గౌడ్ డిమాండ్ చేశారు.

### ప్రభుత్వాలు చేపట్టవలసిన ముఖ్య చర్యలు

ప్రత్యేక ఆర్థిక సహాయ ప్యాకేజీ ప్రకటించాలి. తక్కువ వడ్డీ రుణాలు మరియు సబ్సిడీలు అందించాలి. కుటుంబాలకు ఆరోగ్య బీమా మరియు క్యాష్‌లెస్ వైద్య సేవలు కల్పించాలి. పిల్లలకు విద్యా సహాయం, స్కాలర్‌షిప్‌లు అందించాలి. వృద్ధులకు నెలసరి పెన్షన్ మంజూరు చేయాలి. నైపుణ్యాభివృద్ధి మరియు ఆధునిక శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలి. సంప్రదాయ స్వర్ణకార వృత్తి పరిరక్షణకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి. స్వర్ణకారులు మరియు అనుబంధ కార్మికులు దేశ సంపద సృష్టిలో, ఉపాధి కల్పనలో కీలక పాత్ర పోషిస్తున్నారని, వారి సంక్షేమం కోసం కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని కూనూరు సంజయ్ దాస్ గౌడ్ కోరారు. వారి కుటుంబాల ఆర్థిక స్థిరత్వం మరియు భవిష్యత్తు భద్రతను కాపాడడం ప్రభుత్వాల బాధ్యత అని ఆయన స్పష్టం చేశారు.

# మిర్యాలగూడ బార్ అసోసియేషన్‌లో ఆధునిక సౌకర్యాల ప్రారంభోత్సవం

## రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ ఆవిష్కరణ

మిర్యాలగూడ, మే13, ( ప్రజాజ్యోతి )

: మిర్యాలగూడ కోర్టుల సముదాయంలోని బార్ అసోసియేషన్ హాల్‌లో బుధవారం నూతన కమిటీ ఆధ్వర్యంలో పలు ఆధునిక సౌకర్యాలను ప్రారంభించారు. అసోసియేషన్ అధ్యక్షుడు గౌరు వెంకటేశ్వర్లు, కార్యదర్శి జంగిలి ఎల్లయ్య ఆధ్వర్యంలో అసోసియేషన్ కు వచ్చిన అధికారిక రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్‌ను సీనియర్ న్యాయవాది చకిలం కొండల నాగేశ్వరరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసోసియేషన్‌కు గుర్తింపు లభించడం గర్వకారణమన్నారు. న్యాయవాదులకు ఆహ్లాదకర వాతావరణం కల్పించేందుకు ఏర్పాటు చేసిన ఏసీ సౌకర్యాన్ని సీనియర్ న్యాయవాది కె.ప్రతాప్ రెడ్డి ప్రారంభించారు. ?హై-స్పీడ్ వైఫై డిజిటల్ సౌకర్యాలు సీనియర్ న్యాయవాది లింగంపల్లి అంజయ్యప్రారంభించారు. జియో ఫైబర్ ద్వారా 100 ఎంబిపిఎస్ వేగంతో ప్రతిరోజూ 13 జీబీ డేటా అందుబాటులో ఉంటుందని, దీని ద్వారా బార్ అసోసియేషన్ టీవీలో 1000కి పైగా ఛానెళ్లను వీక్షించవచ్చని కమిటీ తెలిపింది. న్యాయవాది రాయారపు భాస్కర్ సాంకేతిక సమన్వయాన్ని పర్యవేక్షించారు. సభ్యుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన మల్టీ-పిన్ మొబైల్ ఛార్జింగ్ పాయింట్‌ను పురుష న్యాయవాదుల కోసం మహంకాళి రాజేష్ ప్రారంభించారు, మహిళ న్యాయవాదుల కోసం మల్టీపిన్ మొబైల్ ఛార్జింగ్ పాయింట్ ను శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ న్యాయవాదుల వృత్తిపర అవసరాలను గుర్తించి, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకురావడమే అసోసియేషన్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. సౌకర్యాలను న్యాయవాదులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ ?కార్యక్రమంలో అసోసియేషన్ కార్యవర్గ సభ్యుడు , ఉపాధ్యక్షుడు ఈసరం కరుణాకర్, జాయింట్ సెక్రెటరీ రాయారపు భాస్కర్, కోశాధికారి రెడ్డిపల్లి సైదులు, లైబ్రరీ సెక్రెటరీ కందిమళ్ళ వెంకట్ రెడ్డి, భూక్య రమేష్, పెండ్యాల నరసింహారావు, బంటు మహేష్, జయనీ సుస్మిత, సీనియర్ న్యాయవాదులు గుర్రం రామకృష్ణారెడ్డి, కంభం శ్రీనివాస్ రెడ్డి, ఎండి ఇబ్రహీం, మహమ్మద్ ఇక్బాల్, అలుగుబెల్లి భూపతి రెడ్డి, శ్రీదేవి, కొంక నిర్మల, ఆస్మా లు పాల్గొన్నారు.



# ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచండి:

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్

## మిల్లర్లు తరుగు పేరుతో కోత విధిస్తే కఠిన చర్యలు తప్పవు

## కోదాడ నియోజకవర్గ రైస్ మిల్లుల్లో జిల్లా కలెక్టర్, ఎస్పీ సుడిగాలి పర్యటన

## అన్ లోడింగ్ వేగవంతం చేయాలి,హమాలీల సంఖ్యను రెండింతలు పెంచండి

## తరుగు పేరుతో రైతులను మోసం చేస్తే మిల్లర్ల లైసెన్సులు రద్దు

**కోదాడ రూరల్, మే 13 (ప్రజా జ్యోతి):**



సూర్యాపేట జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను మరింత వేగవంతం చేయాలని, రైతులు పండించిన పంటను అమ్ముకోవడంలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్



నందలాల్ పవార్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా ఎస్పీ కె. నరసింహతో కలిసి ఆయన కోదాడ నియోజకవర్గ పరిధిలోని మునగాల, కోదాడ, అనంతగిరి మండలాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లోని పలు రైస్ మిల్లులను సందర్శించి, ధాన్యం అన్ లోడింగ్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. మునగాల మండలంలోని బాలాజీ రైస్ మిల్, కోదాడ మండలంలోని శ్రీ వాసవి మాతా రైస్ మిల్, శ్రీ ధనలక్ష్మి పార్ బాయిల్డ్ రైస్ మిల్‌తో పాటు, అనంతగిరి మండలంలోని పద్మావతి, వెంకటేశ్వర, మరియు లక్ష్మి రైస్ మిల్లులను కలెక్టర్ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అక్కడ లారీలు నిలబడి ఉన్న తీరును,హమాలీలు పని చేస్తున్న విధానాన్ని పరిశీలించిన కలెక్టర్, అన్ లోడింగ్ వేగం పెంచాలని మిల్లర్లను ఆదేశించారు. ?అనంతరం మీడియాతో మాట్లాడిన కలెక్టర్ జిల్లాలో ధాన్యం సేకరణ పరిస్థితిని వివరించారు. ఈ సీజన్‌లో జిల్లా వ్యాప్తంగా 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేయగా, ప్రస్తుతం సుమారు 3 లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల వరకు కొనుగోలు కేంద్రాలకు వచ్చే అవకాశం ఉందన్నారు. ఇప్పటివరకు జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా 2 లక్షల 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని విజయవంతంగా కొనుగోలు చేసి వివిధ మిల్లులకు తరలించడం జరిగిందని స్పష్టం చేశారు. మిగిలిన ధాన్యాన్ని కూడా త్వరితగతిన సేకరించి, వెంటనే బ్యాగింగ్ పూర్తి చేసి మిల్లులకు చేర్చేందుకు అన్ని రకాల ఏర్పాట్లు సిద్ధం చేశామని ఆయన భరోసా ఇచ్చారు. ధాన్యం సేకరణ



ప్రక్రియలో రవాణా పరమైన ఆటంకాలు కలగకుండా పోలీస్, రెవెన్యూ, మరియు రవాణా శాఖల సమన్వయంతో కొనుగోలు కేంద్రాల వద్ద తగినన్ని లారీలను నిరంతరం అందుబాటులో ఉంచుతున్నామని, ఇందుకోసం ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని తెలిపారు. ?మిల్లుల వద్ద అన్ లోడింగ్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా అదనపు గోదాములను గుర్తించామని, పని భారాన్ని తగ్గించి వేగం పెంచడానికి హమాలీల సంఖ్యను రెండింతలు పెంచాలని మిల్లర్లకు ఆదేశాలు జారీ చేశారు. ముఖ్యంగా కోదాడ, హుజూర్ నగర్ ప్రాంతాల్లోని మిల్లులతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ ధాన్యం తరలింపు ప్రక్రియను పర్యవేక్షిస్తున్నామని చెప్పారు. ఇదే సమయంలో రైతుల నుంచి సేకరించిన ధాన్యానికి తరుగు పేరుతో కోతలు విధిస్తే సహించేది లేదని మిల్లర్లను కఠినంగా హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించి రైతులకు నష్టం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు సివిల్ సప్లై మరియు రెవెన్యూ అధికారులతో కూడిన ప్రత్యేక బృందాలు నిరంతరం తనిఖీలు నిర్వహిస్తున్నాయని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట డీఎస్ఓ మోహన్ బాబు, ఆర్డీవో సూర్యనారాయణ, మునగాల తహసిల్దారు సరిత, కోదాడ తహసిల్దార్ సంతోష్ కిరణ్, అనంతగిరి తహసిల్దారు హిమబిందు, వివిధ రైస్ మిల్లుల యజమానులు మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# సాధ్యమైనంత త్వరగా డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల మరమ్మత్తు పనులు పూర్తి చేయాలి





## – జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

**మిర్యాలగూడ, మే 13,( ప్రజాజ్యోతి ):**

మిర్యాలగూడ పట్టణంలోని డబల్ బెడ్ రూమ్ ఇళ్ల మరమత్ పనులు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి చంద్రశేఖర్ అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ గుమస్తాల కాలనీలో త్వరలో ప్రారంభించనున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. గృహ నిర్మాణ, ట్రాన్స్కో, మున్సిపల్, పంచాయతీరాజ్ ,ఆర్ అండ్ బి, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో పనులను సమీక్షించారు. సాధ్యమైనంత త్వరగా వంద శాతం పనులను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రారంభోత్సవానికి మంత్రులు వస్తున్న నేపథ్యంలో ఏర్పాట్లన్నీ సమన్వయంతో పనిచేసి త్వరగా పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.



# అంతర్రాష్ట్ర సరిహద్దులో పటిష్ట నిఘా అక్రమ రవాణాపై ఉక్కుపాదం

### సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ

### రామాపురం చెక్ పోస్ట్ వద్ద తనిఖీలను పర్యవేక్షణ

### ఏపీ-తెలంగాణ సరిహద్దులో 24 గంటల పహారా!

**కోదాడ రూరల్, మే 13(ప్రజాజ్యోతి):**

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య ప్రధాన వారధిగా ఉన్న జాతీయ రహదారి 65పై నిఘాను మరింత కట్టుదిట్టం చేసినట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ పేర్కొన్నారు. బుధవారం కోదాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రామాపురం వద్ద ఏర్పాటు చేసిన అంతర్రాష్ట్ర సరిహద్దు చెక్ పోస్ట్‌ను ఆయన స్వయంగా సందర్శించి, క్షేత్రస్థాయిలో జరుగుతున్న తనిఖీలను







నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెండు రాష్ట్రాల ముఖద్వారమైన రామాపురం చెక్ పోస్ట్ అత్యంత కీలకమైందని, ఇక్కడి నుండి అక్రమ రవాణా సాగకుండా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ముఖ్యంగా పొరుగు రాష్ట్రం ఆంధ్రప్రదేశ్ నుండి వరి ధాన్యం తెలంగాణలోకి ప్రవేశించి ఇక్కడి మార్కెట్లలో విక్రయించకుండా పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని, ఎవరైనా నిబంధనలు అతిక్రమించి ధాన్యం తరలిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వ పంపిణీ బియ్యం , పశువుల అక్రమ రవాణా, మద్యం, ఇసుక మరియు ఇతర నిషేధిత వస్తువుల అక్రమ రవాణాను పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా పోలీస్, రెవెన్యూ మరియు ఇతర శాఖల సిబ్బంది ఇక్కడ 24 గంటల పాటు షిఫ్టుల వారీగా విధులు నిర్వహిస్తున్నారని వెల్లడించారు.

?తనిఖీల సమయంలో సిబ్బంది అత్యంత అప్రమత్తంగా ఉండాలని, ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసిన తర్వాతే అనుమతించాలని ఎస్పీ ఆదేశించారు. అదే సమయంలో, సుదూర ప్రాంతాల నుండి ప్రయాణించే సామాన్య ప్రజలకు మరియు ప్రయాణికులకు తనిఖీల వల్ల ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని, వారితో మర్యాదగా ప్రవర్తించాలని సూచించారు. చెక్ పోస్ట్ వద్ద రాత్రి సమయాల్లో తనిఖీలు చేసేటప్పుడు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, సిబ్బందికి అవసరమైన కనీస సదుపాయాలు మరియు రక్షణ పరికరాలను అందుబాటులో ఉంచాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా సరే వదిలిపెట్టబోమని, సరిహద్దుల గుండా అక్రమ రవాణా చేసే ముఠాల కదలికలపై నిరంతరం నిఘా ఉంచామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్పీతో పాటు కోదాడ డిఎస్పి శ్రీనివాస్ రెడ్డి, రూరల్ ఎస్సై వేణుగోపాల్ రెడ్డి,స్థానిక పోలీస్ అధికారులు, సిబ్బంది మరియు పాల్గొన్నారు.

# ఎస్సీ కార్పొరేషన్ రుణాల అభ్యర్థులకు ముగిసిన ఇంటర్వ్యూలు

**మిర్యాలగూడ, మే 13,( ప్రజాజ్యోతి ):**

షెడ్యూల్ కులాల కార్యాచరణ 2025 - 26 సంవత్సరం ఓబిఎంఎంఎస్ ఆన్లైన్ లో ఎలక్ట్రిక్ వెహికల్ రెండు చక్రాల బండి, ఎలక్ట్రిక్ వెహికల్ మూడు చక్రాల బండి ఆటో, పాడి పశువుల, సోలార్ సిస్టం పథకాల కోసం దరఖాస్తు చేసుకున్న నిరుద్యోగ ఎస్సి యువతీ యువకులకు ఒకటో కేటగిరీ 35, రెండో కేటగిరి 141, మూడో కేటగిరి 67 మొత్తం 243 అభ్యర్థులకు మండల పరిషత్ మీటింగ్ హాలులో బుధవారం ఇంటర్వ్యూ నిర్వహించారు. అభ్యర్థుల సిబిల్ స్కోర్ వెరిఫై చేయుటకు సంబంధిత క్లస్టర్ బ్యాంకు అధికారులకు పంపించనున్నారు. తదుపరి నల్లగొండ జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎస్సీ కార్పొరేషన్ తగిన చర్యకు పంపించబడును. కార్యక్రమంలో ఎంపీడీఓ ఎం.శేషగిరిశర్మ, మండల





పంచాయతీ అధికారి మాతంగి రమేష్, క్లస్టర్ బ్యాంకు అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, కంప్యూటర్ ఆపరేటర్లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రిలోనే సాధారణ కాన్పులు సాధ్యం..



**నూతనకల్ ..మే 13 (ప్రజా జ్యోతి):**

ప్రభుత్వ ఆసుపత్రిలోనే సాధారణ కాన్పులు సాధ్యమని మండల వైద్యాధికారి డాక్టర్ కీసర ఆశ్రీత రెడ్డి అన్నారు. బుధ వారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చిల్పకుంట్ల గ్రామానికి చెందిన పులుసరి ఉమారాణి భర్త పులుసరి మహేష్ మంగళవారం ఉదయం 8:45 కి పురిటి నొప్పులతో ఆసుపత్రికి వచ్చి అడ్మిట్ అయ్యారని, అన్ని రకాల పరీక్షలు నిర్వహించిన అనంతరం రాత్రి 10:32 నిమిషాలకు సాధారణ కాన్పు చేసినట్లు ఉమారాణి పండంటి ఆడశిశువు కు జన్మనిచ్చినట్లు,శిశువు 3.2 కేజీల బరువుతో ఉండి తల్లి కూతుర్లు ఆరోగ్యంగా ఉన్నట్లు వారు తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చి వైద్యాన్ని పొందినట్లయితే ప్రజలకు ఎలాంటి ఆర్థిక భారం ఉండదని, ప్రభుత్వ ఆసుపత్రిలోనే నాణ్యమైన వైద్యం అందించబడుతుందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ చరన్ నాయక్ హెచ్ఎస్ చిన్ని ,ఏఎన్ఎం రజిని, మౌనిక, ప్రియాంక,నర్సింగ్ ఆఫీసర్స్ రమాదేవి,ఆశా కార్యకర్త వెంకటమ్మ పాల్గొన్నారు.

# పారిశ్రామిక ప్రగతిలో సిఐఐది కీలక భూమిక

### పశ్చిమాసియా యుద్ధంతో సంక్షోభ పరిస్థితులు

### ప్రధాని మోడీ మిషన్ దేశానికి అవసరం

### అందరం కూడా దానిని అసనుసరిస్తే మంచిది

### సవాళ్లను అధిగమించే సమయం ఇదే

### సిఐఐ సదస్సులో ఏపి సిఎం చంద్రబాబు

**న్యూఢిల్లీ**

పారిశ్రామిక పురోగతిలో సీఐఐది కీలక పాత్ర అని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నేతృత్వంలో దేశం పారిశ్రామికంగా వృద్ధి చెందుతోందని పేర్కొన్నారు. వినూత్న ఆలోచనలతో లక్ష్యాలు చేరుకోవచ్చని వివరించారు. 1990 నాటి ఆర్థిక సంస్కరణల ఫలితాలను ఇప్పుడు చూస్తున్నామని చెప్పుకొచ్చారు. సోమవారం ఢిల్లీలో జరిగిన సీఐఐ వార్షిక సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొని ప్రసంగించారు. ప్రధాని మోదీ సుస్థిరమైన పాలన అందిస్తున్నారని తెలిపారు. ప్రజలు ఖర్చులు తగ్గించుకోవాలని మోదీ సూచించారని అన్నారు. సంక్షోభ పరిస్థితులను ఎదుర్కొనేందుకు కొన్ని అంశాలతో ప్రధాని మోదీ జాతీయ మిషన్‌ను ప్రకటించారు. ప్రధాని మిషన్‌ను అందరూ ముందుకు తీసుకెళ్లాలి. ఇది ప్రధాని టాస్క్ మాత్రమే కాదు, మనందరిది. సంక్షోభం నుంచి వచ్చిన సవాళ్లను అవకాశాలుగా మలుచుకోవాలి. సరైన సమయంలో సరైన నాయకుడిగా మోదీ ఉన్నారని సీఎం వ్యాఖ్యానించారు. ప్రపంచంపై పశ్చిమాసియా యుద్ధ ప్రభావం తీవ్రంగా ఉందని వెల్లడించారు. పశ్చిమాసియా యుద్ధ ప్రభావం భారత్‌పై పడకుండా కేంద్ర ప్రభుత్వం చూసిందని తెలిపారు. ప్రస్తుతం ఏఐ, క్వాంటమ్ కంప్యూటింగ్, సెమీ కండక్టర్లు.. క్లీన్ ఎనర్జీ యుగం నడుస్తోందని వివరించారు. వికసిత్ భారత్ దిశగా ముందుకెళ్తున్నామని చెప్పుకొచ్చారు. భారత ఆర్థికవృద్ధి వేగంగా కదులుతోందని అన్నారు. పెట్టుబడులకు స్వర్గధామం ఆంధ్రప్రదేశ్ అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# కోదాడ రహదారులపై 'ఆపరేషన్ రోప్'..

ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టడమే లక్ష్యం!

కోదాడ టౌన్, మే13 (ప్రజా జ్యోతి):

కోదాడ పట్టణ ముఖచిత్రాన్ని మార్చే దిశగా, పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీకి అడ్డుకట్ట వేసేందుకు జిల్లా పోలీస్ శాఖ నడుం బిగించింది. పట్టణంలో ట్రాఫిక్ వ్యవస్థను ప్రక్షాళన చేస్తూ, వాహనదారుల రాకపోకలను సులభతరం చేసేందుకు జిల్లా ఎస్పీ నర్సింహ బుధవారం నాడు స్వయంగా రంగంలోకి దిగారు. స్థానిక పోలీస్ అధికారులతో కలిసి పట్టణంలోని ప్రధాన రహదారులు, రద్దీగా ఉండే కూడళ్లను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు.

?ఆక్రమణలపై ఉక్కుపాదం:

పరిశీలన సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, రహదారులను ఆక్రమించి వ్యాపారాలు చేయడం వల్ల ట్రాఫిక్ స్తంభించిపోతోందని, ఇది సామాన్య ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా మారిందని అసహనం వ్యక్తం చేశారు. రోడ్లపై దుకాణాల సామాగ్రిని ఉంచేవారిని తక్షణమే గుర్తించి, మున్సిపల్ అధికారులతో సమన్వయం చేసుకొని ఆక్రమణలను తొలగించాలని అధికారులను ఆదేశించారు. "రోడ్డు మీద వ్యాపారం కాదు,రోడ్డు వాహనాల కోసం, ఫుట్‌పాత్ పాదచారుల కోసం" అనే నినాదాన్ని పటిష్టంగా అమలు చేయాలని సూచించారు.పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణకు గానూ 'ఆపరేషన్ రోప్' కార్యక్రమాన్ని అత్యంత పటిష్టంగా అమలు చేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. లైన్ క్రమశిక్షణ పాటించని వారు, నో-పార్కింగ్ జోన్లలో వాహనాలు నిలిపేవారిపై నిఘా ఉంచాలని ట్రాఫిక్ పోలీసులను ఆదేశించారు. ఎక్కడైతే రోడ్లు గుంతలమయంగా ఉండి ట్రాఫిక్‌కు ఆటంకం కలిగిస్తున్నాయో, అక్కడ తక్షణమే మరమ్మతులు చేపట్టేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన వివరించారు.

ప్రజలు సహకరించాలి:

కేవలం పోలీసుల చర్యల వల్ల మాత్రమే మార్పు రాదని, వాహనదారులు, ప్రజలు స్వచ్ఛందంగా ట్రాఫిక్ నిబంధనలను పాటించాలని ఎస్పీ పిలుపునిచ్చారు. ప్రయాణ సమయంలో వేగ నియంత్రణ, హెల్మెట్ ధరించడం మరియు సరైన పార్కింగ్





పద్ధతులను పాటించడం ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చని తెలిపారు. ఇతరులకు అసౌకర్యం కలిగించేలా వాహనాలు నడిపితే జరిమానాలు తప్పవని హెచ్చరించారు.?ఈ క్షేత్రస్థాయి పర్యటనలో ఎస్పీ వెంట స్థానిక డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, పట్టణ ఇన్స్పెక్టర్ శివశంకర్, ట్రాఫిక్ ఎస్ఐ అంజిరెడ్డి మరియు ఇతర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. ఎస్పీ పర్యటనతో కోదాడలో ఆక్రమణదారుల గుండెల్లో రైళ్లు పరిగెడుతుండగా, సామాన్య వాహనదారులు మాత్రం హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# స్వచ్ఛ సర్వేక్షణ్ సిటిజన్ ఫీడ్ బ్యాక్‌పై ప్రత్యేక దృష్టి సారించాలి..

నల్లగొండ నగర కార్పొరేషన్ కమిషనర్ బచ్చలకూరి శరత్ చంద్ర.

నగర ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛమైన నల్లగొండ లక్ష్యం..

ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలి..

అధికారులతో సమీక్ష సమావేశం..

నల్గొండ మే 13,

(ప్రజా జ్యోతి): కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న స్వచ్ఛ సర్వేక్షణ్‌లో నల్లగొండ నగరానికి మెరుగైన ర్యాంక్ సాధించేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పని చేయాలని నల్లగొండ నగర కార్పొరేషన్ కమిషనర్ బచ్చలకూరి శరత్ చంద్ర సూచించారు. బుధవారం కార్పొరేషన్ కార్యాలయ సమావేశ మందిరంలో సెక్షన్ హెడ్లు, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, టీఎంసీలు,



కమ్యూనిటీ ఆర్గనైజర్లు, మేప్మా రిసోర్స్ పర్సన్స్, రియు శానిటరీ జవాన్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముఖ్యంగా సిటిజన్ ఫీడ్ బ్యాక్ కార్యక్రమంపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి స్వచ్ఛ సర్వేక్షణ్ యాప్ ద్వారా ఫీడ్ బ్యాక్ నమోదు చేయించేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.పట్టణంలోని అన్ని డివిజన్లలో పారిశుధ్య నిర్వహణను మరింత మెరుగుపరచడంతో పాటు ప్రజల్లో పరిశుభ్రతపై అవగాహన పెంపొందించాలని సూచించారు. నగర ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛమైన నల్లగొండ లక్ష్యంగా కృషి చేయాలని పేర్కొన్నారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక ,99 రోజుల కార్యాచరణలో భాగంగా నిర్వహించనున్న ఇండీ పప్పీ అడాప్షన్ ప్రోగ్రామ్‌పై









ప్రత్యేకంగా చొరవ చూపాలన్నారు. ప్రతి డివిజన్ లోని ఇండీ పప్పీల వివరాలను డివిజన్ వారీగా గుర్తించి నమోదు చేసి ఆదివారంలోగా పూర్తి చేయాలని మెప్మా రిసోర్స్ పర్సన్స్, వార్డు అధికారులు, శానిటరీ జవాన్లను ఆయన ఆదేశించారు. రాబోయే వారంలో ఇండీ పప్పీ అడాప్షన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతి కుటుంబం జంతు సంరక్షణ పట్ల బాధ్యతతో దత్తత తీసుకునేందుకు ముందుకు రావాలని, వారందరికి అడాప్షన్ సర్టిఫికెట్‌తో పాటు ఉచితంగా వ్యాక్సిన్స్ వేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి వెటర్నరీ, పశుసంవర్ధక శాఖతో సమన్వయం చేసుకుని అవసరమైన అన్ని ఏర్పాట్లు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో మున్సిఫల్ డీఈ అశోక్, ఏఈ దిలిప్‌భార్గవ్, శానిటరీ ఇన్స్పెక్టర్లు గడ్డం శ్రీనివాస్, సంద్యాల ప్రదీప్ రెడ్డి, టీఎంసీ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, మెప్మా సిబ్బంది, వార్డు అధికారులు, కార్యాలయ సిబ్బంది, శానిటరీ సిబ్బంది పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించిన మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల

నాంపల్లి,మే,13(ప్రజా జ్యోతి): మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను మునుగోడు మాజీ శాసనసభ్యులు కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి సందర్శించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. తమ ధాన్యం తెచ్చి గత 20రోజులు గడుస్తుందని, మ్యాచర్ వచ్చినప్పటికీ ధాన్యం తూకం వేయడం లేదని రైతులు మొర పెట్టుకున్నారు. ప్రభుత్వం చెప్పేదొకటి చేసేది ఒకటని ఆయన అన్నారు. కొనుగోలు కేంద్రాల్లో 500 బస్తాల ధాన్యం తూకం వేసి సిద్ధంగా ఉంది. లారీల కోసం ఎదురుచూపులు చూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని మండి పడ్డారు. ఈ ప్రభుత్వానికి చీమకుట్టినట్లుగా కూడా లేదన్నారు. ప్రభుత్వం చెప్పేది ఒక్కటి చేసేది ఒక్కటి అన్నారు. సరైన వసతులు ఏర్పాటు చేసేది లేదు. నామమాత్రంగా నడిపిస్తున్నారని అన్నారు. గత ప్రభుత్వంలో ధాన్యం మ్యాచ్ వచ్చిన వెంటనే తూకం వేసి కొనుగోలు చేసేవారని, ఆయన అన్నారు. ఈ ప్రభుత్వంలో ఏడ చూసిన దానం కుప్పలు ఉన్నాయని తెలిపారు. రైస్ మిల్లర్ల వద్ద మంత్రులు, ఎమ్మెల్యేల వాటాలు ఎంత చెప్పాలన్నారు. మంత్రి పదవి మీద , బెల్ట్ షాపుల మీద ఉన్న శ్రద్ధ రైతుల సమస్య పట్ల మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్ రెడ్డికి లేదన్నారు. కాంగ్రెస్ పోవాలి.. బిఆర్ఎస్ రావాలి. అప్పుడే రైతులు ప్రజలు బాగుపడతారని తన దృష్టికి ప్రజలు తెచ్చారని అన్నారు. వారం, పది రోజుల్లో రైతుల సమస్యలు తీర్చకపోతే బిఆర్ఎస్ పెద్ద ఎత్తున ధర్నా, రాస్తారోకో కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరించారు.



# గ్రామీణ ప్రజలకు తాగునీటి కల్పనే ప్రభుత్వ లక్ష్యం ...మంత్రి ఉత్తమ్

**-హుజూర్‌నగర్ నియోజకవర్గంలో రూ.1.50 కోట్లతో మంచినీటి సౌకర్యాల అభివృద్ధి**

**హుజూర్ నగర్ మే 13 (ప్రజా జ్యోతి)**



గ్రామీణ ప్రాంతాల ప్రజలకు తాగునీటి కల్పనే ప్రభుత్వ లక్ష్యం అని రాష్ట్ర నీటిపారుదల,పౌరసరఫరాల మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. బుధవారం హుజూర్‌నగర్ నియోజకవర్గంలో గ్రామీణ ప్రాంతాల్లో మరింత మెరుగైన మంచినీటి సౌకర్యాల కల్పనకు రూ.1.50 కోట్ల ఎస్డిఎఫ్ నిధులను నియోజకవర్గంలోని 55 గ్రామాల్లో తాగునీటి సమస్యలను పరిష్కరించేందుకు పంపు సెట్లు, బోర్‌వెల్స్, పైప్‌లైన్‌ల ఏర్పాటు, పాత
ఓ హెచ్ ఎస్ అర్ ల మరమ్మతులు తదితర అభివృద్ధి పనులకు చేపట్టనున్నట్లు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో మంత్రి పేర్కొన్నారు.

మండలాల వారీగా నిధుల కేటాయింపు ఇలా ఉంది:
చింతలపాలెం మండలంలోని 6 గ్రామాలకు రూ.16 లక్షలు
హుజూర్‌నగర్ మండలంలోని 4 గ్రామాలకు రూ.12.50 లక్షలు
నేరేడుచర్ల మండలంలోని 6 గ్రామాలకు రూ.13.50 లక్షలు
మఠంపల్లి మండలంలోని 8 గ్రామాలకు రూ.28.50 లక్షలు
గరిడేపల్లి మండలంలోని 15 గ్రామాలకు రూ.38.50 లక్షలు
పాలకవీడు మండలంలోని 6 గ్రామాలకు రూ.14 లక్షలు
మేళ్లచెర్వు మండలంలోని 10 గ్రామాలకు రూ.27 లక్షలు

# చింతలపాలెం ఎస్సైగా పి. పరమేష్

చింతలపాలెం, మే 13 (ప్రజా జ్యోతి): చింతలపాలెం పోలీస్ స్టేషన్ నూతన ఎస్సైగా పి. పరమేష్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో చింతలపాలెం పోలీస్ స్టేషన్‌లో రెండు సంవత్సరాలు ఎస్సైగా విధులు నిర్వహించిన ఆయన అనంతరం పెదవూర, మిర్యాలగూడ, నేరేడుచర్ల ప్రాంతాల్లో సేవలందించారు. ప్రస్తుతం మేళ్లచెరువు పోలీస్ స్టేషన్ నుంచి బదిలీపై తిరిగి చింతలపాలెంకు వచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బంది ఆయనకు స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఎస్సై పి. పరమేష్ మాట్లాడుతూ చింతలపాలెం ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ శాంతి భద్రతల పరిరక్షణకు కట్టుబడి పనిచేస్తానని తెలిపారు. ప్రజలు పోలీస్ శాఖకు సహకరించి నేర నియంత్రణలో భాగస్వాములు కావాలని కోరారు. యువత చట్టాలను గౌరవిస్తూ సమాజ అభివృద్ధికి తోడ్పడాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో పారదర్శకంగా వ్యవహరిస్తూ పోలీస్ స్టేషన్‌ను ప్రజలకు మరింత చేరువ చేస్తామని అన్నారు. ప్రస్తుత ఎస్సై ఎన్. సందీప్ రెడ్డి సూర్యాపేట వన్ టౌన్ పోలీస్ స్టేషన్‌కు బదిలీపై వెళ్లారు.




# తాలు పేరుతో... అక్రమ తూకాలు వేస్తే తాటతీస్తాం...!

## ధాన్యం కొనుగోళ్లలో మోసాలకు, అక్రమ వసూళ్లకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు

**– జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్**

## పలు మిల్లులో తనిఖీలు

**మిర్యాలగూడ, మే 13,( ప్రజాజ్యోతి ):**

రబీ ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడటానికి నల్గొండ జిల్లా పోలీస్ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ తెలిపారు.బుధవారం మిర్యాలగూడ పరిధిలోని వసుంధర,ఆర్.ఎస్.వి, అనంతసాయి,పారాబాయిల్డ్ మిల్లులను ఆకస్మికంగా తనిఖీ చేసిన సందర్భంగా జిల్లా ఎస్పీ పరిస్థితిని సమీక్షించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల నుండి వచ్చిన ధాన్యాన్ని రైస్ మిల్లర్లు మొదటి ప్రాధాన్యతతో అన్లోడ్ చేసుకోవాలని స్పష్టం చేశారు. మిల్ పాయింట్‌కు వచ్చిన ప్రతి లారీని 12 గంటల లోపు అన్లోడ్ చేసి తిరిగి కొనుగోలు కేంద్రాలకు పంపేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.ధాన్యం అన్లోడింగ్ ప్రక్రియలో ఎలాంటి జాప్యం, నిర్లక్ష్యం లేదా రైతులకు ఇబ్బందులు కలిగించే పరిస్థితులు తలెత్తకుండా పోలీస్ శాఖ తరఫున ప్రతి మిల్ పాయింట్ వద్ద ఒక పోలీస్ కానిస్టేబుల్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో కొనసాగుతున్న ధాన్యం కొనుగోళ్ల సందర్భంగా కొంతమంది కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లు, మధ్యవర్తులు రైతులను మోసం చేస్తున్నట్లు పోలీస్ శాఖ దృష్టికి వచ్చినట్లు ఆయన తెలిపారు. రైతుల కష్టార్జిత ధాన్యంపై ఎలాంటి అక్రమాలు, దోపిడీలు, బెదిరింపులు జరిగినా సహించబోమని స్పష్టం చేశారు.కొన్ని కొనుగోలు కేంద్రాల్లో తాలు పేరుతో ఒక్కో ధాన్య బస్తాకు రెండు నుంచి మూడు కిలోల వరకు అధిక తూకం వేస్తూ రైతులను నష్టపరుస్తున్నట్లు సమాచారముందన్నారు. మిల్లులకు



ధాన్యం చేరుకున్న తర్వాత బస్తా కొద్దీ కటింగ్‌లు వేయడం, నాణ్యత పేరుతో రైతులపై అనవసర ఒత్తిడి తీసుకురావడం, ఏ గ్రేడ్ ధాన్యశీ అని నిర్ధారించి ట్రక్ సీట్ రాసి మిల్లుకు పంపించిన తర్వాత మిల్లర్లు బి గ్రేడ్ కింద దిగుమతి చేసుకుంటామని రైతులను ఇబ్బంది పెడుతూ క్వింటాల్‌కు రూ.20 వరకు తగ్గించి చెల్లింపులు చేయడం వంటి అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు.ఇదిచాలదన్నట్లు కొంతమంది లారీ యజమానులు, హమాలీలు బస్తాకు అదనంగా రూ.2 చెల్లిస్తేనే ధాన్యం లోడ్ చేస్తామని రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు ఎస్పీ పేర్కొన్నారు. రైతుల బలహీన పరిస్థితిని ఆసరాగా చేసుకుని డబ్బులు డిమాండ్ చేయడం, బలవంతపు వసూళ్లకు పాల్పడడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు.ధాన్యం కొనుగోలు ప్రక్రియలో పాల్గొనే ప్రతి అధికారి, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లు, రవాణాదారులు ప్రభుత్వ నిబంధనలను కచ్చితంగా పాటించాలని సూచించారు. రైతుల నుండి ఎలాంటి అక్రమ వసూళ్లు చేసినా, అధిక తూకం వేయించినా, కటింగ్‌లు పెట్టినా, చెల్లింపుల్లో మోసాలకు పాల్పడినా సంబంధిత వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.అలాగే రైస్ మిల్లర్లు ప్రభుత్వ ధాన్యానికి ప్రాధాన్యత ఇవ్వకుండా ప్రైవేట్ ధాన్యాన్ని ముందుగా దించుకుంటే లేదా రైతులను ఇబ్బందులకు గురిచేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.రానున్న పది రోజుల పాటు జిల్లాలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసామని, ఇతర ప్రాంతాల నుండి అక్రమంగా ధాన్యం రాకుండా చెక్ పోస్టుల వద్ద పర్యవేక్షణను మరింత కట్టుదిట్టం చేస్తున్నామని తెలిపారు.



రైతులు ఎవరైనా ధాన్యం కొనుగోళ్లలో అక్రమాలు, అదనపు వసూళ్లు, బెదిరింపులు, మోసాలకు గురైతే వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-100 కు సమాచారం ఇవ్వాలని జిల్లా ఎస్పీ సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఎలాంటి అవకతవకలు జరగకుండా రెవెన్యూ, వ్యవసాయ,పౌరసరఫరాల శాఖలతో సమన్వయం చేసుకుంటూ నిరంతర పర్యవేక్షణచేపడుతున్నట్లు చెప్పారు.జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల అధికారులకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు,రైస్ మిల్లులపై ప్రత్యేక నిఘా ఉంచాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ధాన్యం కొనుగోలు ప్రక్రియ సజావుగా సాగేందుకు పోలీస్ శాఖ పూర్తిస్థాయిలో సహకారం అందిస్తుందని జిల్లా ఎస్పీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మిర్యాలగూడ డిఎస్పీ రాజశేఖర్ రాజు, ఎస్బి సీఐ ఆదిరెడ్డి,రూరల్ సిఐ పి.ఎన్.డి ప్రసాద్,రూరల్ ఎస్.ఐ లక్ష్మయ్య పాల్గొన్నారు.



# సీఎం సహాయనిది పేదలకు వరం..



నూతనకల్ ...మే 13 (ప్రజాజ్యోతి):

సీఎం సహాయనిది పేదల పాలిట ఒక వరమని మండల యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు నల్లెద తిరుమల్ రెడ్డి అన్నారు. బుధవారం తెలంగాణ రాష్ట్ర రోడ్లు,భవనాలు,సినిమాటోగ్రఫీ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఆదేశాల మేరకు రాయిపహాడ్ గ్రామానికి చెందిన దాసరి ఉప్పలయ్యకు 57,500 రూపాయల సీఎంఆర్ఎఫ్ చెక్కును అందజేసి మాట్లాడారు. ప్రమాదాల బారిన పడిన నిరుపేద కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం తరపున అందించే సీఎం సహాయనిధి పేదలకు ఎంతో మేలు చేసి ఆర్థిక భారాన్ని తగ్గిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శిరీష,బాలాజీ నాయక్,నల్లెద నరేష్ రెడ్డి, ఉమేష్,సంతోష్ పాల్గొన్నారు.

# అన్నా డిఎంకెలో లుకలుకలు

### పళనిస్వామి నాయకత్వంపై తిరుగుబాటు

### టివికెకు మద్దతు ప్రకటించిన షణ్ముగం వర్గం

చెన్నై,

తమిళనాడు అసెంబ్లీ ఎన్నికల ఫలితాల అనంతరం అన్నాడీఎంకేలో లుకలుకలు బయటపడ్డాయి. పళనిస్వామి నాయకత్వంపై తిరుగుబాటు మొదలయ్యింది. తాజాగా ఆ పార్టీలోని సీవీ షణ్ముగం వర్గం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి విజయ్ సారథ్యంలోని తమిళగ వెట్రి కళగంకు మద్దతు ప్రకటించింది. ఆయన వర్గంలో 30 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. డీఎంకేతో చేతులు కలపాలని అన్నాడీఎంకే అనుకుందని, అందుకే పళనిస్వామి వర్గం నుంచి తాము విడిపోయామని మంగళవారంనాడు మీడియాతో మాట్లాడుతూ షణ్ముగం తెలిపారు. ఎన్డీయే కూటమి నుంచి బయటకు వచ్చినట్టు చెప్పారు. వరుస ఓటములకు పళనిస్వామే కారణమని విమర్శించారు. పార్టీ పదవి నుంచి ఆయన దిగిపోవాలని డిమాండ్ చేశారు. అన్నాడీఎంకే గత దశాబ్ద కాలంగా పలు ఓటములను చవిచూసిందని, మూడుసార్లు చిరకాల ప్రత్యర్థి డీఎంకే చేతిలో ఓడిపోతే, గత నెలలో టీవీకే చేతిలో మరో ఓటమి చవిచూసిందని షణ్ముగం తెలిపారు. పార్టీని పునరుద్ధరించాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అన్నాడీఎంకే భవిష్యత్తుపై కూలంకషంగా చర్చించాలని అన్నారు. ఎన్నికల్లో విజేతగా నిలిచిన టీవీకేకు మద్దతివ్వాలని మేము నిర్ణయించాం. డీఎంకేకు వ్యతిరేకంగానే అన్నాడీఎంకే పార్టీని స్థాపించడం జరిగింది. 53 ఏళ్లుగా డీఎంకేకు వ్యతిరేకంగానే పార్టీ రాజకీయాలు నడిచాయి.

# ధాన్యం లారీలను రైస్ మిల్లర్లు దిగుమతి చేయడానికి కృషి చేయాలి...

## జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్





నల్గొండ మే 13(ప్రజాజ్యోతి ప్రతినిధి)

: రైస్ మిల్లర్లు దాన్యం లారీలను వెంటనే దింపుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. బుధవారం ఆయన మిర్యాలగూడలోని వైష్ణవి రైస్ మిల్లును ఆకస్మికంగా తనిఖీ చేశారు. ట్రక్ సీట్లు, ఆన్ లోడ్ ప్రక్రియను పరిశీలించారు. ప్రతిరోజు కనీసం 10 లారీలు దింపుకోవాలని ఆదేశించారు. వచ్చిన ట్రక్ సీట్లు అన్నింటిని వెంట వెంటనే పంపించడమే కాకుండా, టాబ్ ఎంట్రీ నూటికి నూరు శాతం పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా మిల్లుల వద్ద నియమించిన పోలీసు, జిపిఓ ఇతర అధికారులు సిబ్బందితో మాట్లాడి ధాన్యం అన్లోడ్ పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ గుమస్తాల కాలనీలో త్వరలో ప్రారంభించనున్న డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించారు. గృహ నిర్మాణ, ట్రాన్స్కో, మున్సిపల్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బి, రెవెన్యూ తదితర శాఖల అధికారులతో పనులను సమీక్షించారు. సాధ్యమైనంత త్వరగా 100% పనులను పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. జిల్లా కలెక్టర్ వెంట మిర్యాలగూడ ఆర్డీవో రమణారెడ్డి, తహసిల్దార్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు ఉన్నారు.

